క్లుప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ

కడప వైఎస్ఆర్ సర్కిల్: గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని మార్చి 5న 30 గంటల నిరాహార దీక్షను నిర్వహిస్తున్నట్లు వీఆర్ఏల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జి. ఈశ్వరయ్య తెలిపారు. బుధవారం నగరంలోని హోచిమన్ భవన్‌లో దీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం, రాష్ట్ర సహాయ కార్యదర్శి కోడూరు పుల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీ. మణికుమార్, బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇసుక విధానంపై చర్యలు చేపట్టాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఇసుక విధానం కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పాలెం సురేష్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కడప నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇసుక విధానం వల్ల సామాన్య ప్రజలకు, నదీ ప్రాంత గ్రామాలలోని రైతులకు, భవన నిర్మాణ దారులకు ఇసుక అందకపోవడం వారి కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా కార్మికులు జీవనోపాధి కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు పవన్ కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, రవి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

3న సమావేశం

కడప అర్బన్: దేవుని కడప పోలీసు డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల పరస్పర సహకార గృహ నిర్మాణ సంఘం మహాసభ ద్వితీయ అర్ధ సంవత్సరం (2023–2024) సమావేశంను మార్చి 3వ తేదీన ఉదయం 10 గంటలకు కడపలోని వైఎస్ఆర్ పోలీసు కాలనీ ఆఫీసులో నిర్వహించనున్నట్లు దేవుని కడప పోలీస్ హౌసింగ్ సొసైటీ ప్రెసిడెంట్ కె. ప్రభాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశంలో ఇళ్ల స్థలాలు పొందిన సభ్యులు గృహ నిర్మాణంను వెంటనే చేసుకోవాలని, వైఎస్ఆర్ పోలీస్ కాలనీలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కరెంట్ పోల్స్ ఏర్పాటు, సంఘంలో 1 నుంచి 181 ప్లాటు వరకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, సంఘం రాబడులు, చెల్లింపులపై చర్చించి నిర్ణయం తీసుకోవడం, ఆడిట్ చేయుటతో పాటు, ఇతర అంశాల గురించి చర్చిస్తామన్నారు.

నేటి నుంచి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీస్వామి యాత్ర

కడప కల్చరల్ : శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య శ్రీ శంకర విజయేంద్రమ సరస్వతీ స్వామి గురువారం నుంచి శనివారం వరకు కడప నగరంలో భక్తులకు అందుబాటులో ఉంటారని చిన్మయమిషన్ కడపశాఖ, శ్రీ లలిత పంచాయతన ఆలయ నిర్వాహకులు స్వామి తురియానంద సాక్షికి తెలిపారు. ఆయన తన విజయ యాత్రలో భాగంగా శ్రీ లలితా పంచాయతన ఆలయంలో భక్తులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు భక్తులకు దర్శనం, ఆశీస్సులు, 9 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలోగల తేజోమయ ఆడిటోరియంలో త్రికాల పూజ, విశేష పూజలు ఉంటాయన్నారు.

'జగదీష్'లో ఆధునిక న్యూరో కేర్ వైద్య సేవలు



మాట్లాడుతున్న న్యూరో సర్జన్ జగదీశ్వరరెడ్డి

కడప రూరల్ : కడప నగరంలోని జగదీష్ న్యూరో కేర్ ఆస్పత్రిలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, న్యూరో సర్జన్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. జగదీష్ న్యూరో కేర్ ఆస్పత్రి 11వ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తమ ఆస్పత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. తలకు గాయాలు, బ్రెయిన్‌స్టోక్ తదితర సమస్యలకు సంబంధించి అత్యవసర సమయంలో ప్రాణాపాయం నుంచి కాపాడటం జరిగిందన్నారు. వారిలో చాలామందికి ఆపరేషన్ లేకుండా మెరుగైన వైద్య సేవలతో ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దామన్నారు. కొద్దిమందికి మెదడు, వెన్నెముక వంటి క్లిష్టమైన ఆపరేషన్ల ద్వారా విజయవంతంగా చికిత్సలు నిర్వహించామన్నారు. తమ ఆస్పత్రిలో అత్యాధునిక ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, సిటీ స్కాన్ కలవన్నారు. ఆస్పత్రిలో లభించే ఆధునిక వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యం

చెన్నూరు : విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎంఈఓ గంగిరెడ్డి అన్నారు. తూర్పు హరిజనవాడ ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాడు నేడు కింద పాఠశాల రూపురేఖలను మార్చడమేగాక, విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, బూట్లు, దుస్తులు, నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారన్నారు. 2017లో ఈ పాఠశాలలో 17 మంది ఉండగా, నేడు 43 మంది చేరారన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

– ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

కడప కార్పొరేషన్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష అన్నారు. బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా స్థానిక 35వ డివిజన్ నకాష్‌లోని పలు వీధుల్లో ఆయన ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ కుటుంబానికి లబ్ధి చేకూరిందని, సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పలువురు తమ సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

– సయ్యద్ భాను బీ అనే మహిళ మాట్లాడుతూ తమకు జగనన్న ఇంటి స్థలం, నిర్మాణానికి నగదు, జగనన్న అమ్మ ఒడి, వైఎస్ ఆర్ పింఛన్ కానుక పథకాల ద్వారా రూ.10.60 లక్షల లబ్ధి కలిగిందని సంతోషం వ్యక్తం చేసింది.

– ఎస్. రజియా అనే మహిళ మాట్లాడుతూ జగనన్న పాలనలో తమకు ఇంటి స్థలం, ఇంటిని నిర్మించు కోవడానికి నగదు, జగనన్న అమ్మ ఒడి, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ పింఛన్ కానుక వంటి పథకాల ద్వారా రూ. 9.90 లక్షలు లబ్ధి చేకూరిందని ఆనందం వ్యక్తం చేసింది.

– కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ ఎస్ఏ షంషీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి శివప్రసాద్, పి. జయచంద్రారెడ్డి, పవర్ అల్తాఫ్, సుబ్బారెడ్డి, తోటక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

మనసున్న ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలి

కడప కార్పొరేషన్: నిరుపేదల ఆరోగ్యం కోసం ఎన్ని కోట్లు అయినా ఖర్చుపెట్టే మంచి మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద కడప నగరానికి చెందిన సయ్యద్ ఆరిఫ్, షేక్ అక్తర్ బేగం, ఎస్. అంజూమ్ బేగం, జ్యోతి దినేష్ కుమా ర్, ఎస్. రమేష్, ఎం. వెంకట సుబ్బమ్మ, షేక్ షబ్నామ్ లకు రూ. 18.40 లక్షలు, షేక్ సుబాన్ వలీకి రూ.4 లక్షల ఎల్‌ఓసి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజాద్ బాష మాట్లా డుతూ వైఎస్ఆర్ ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ ని గత పాలకులు నిర్లక్ష్యం చేసారన్నారు. అయితే వైఎస్ఆర్ తనయుడు వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఆరోగ్యశ్రీకి పెద్దపీట వేస్తూ దాదాపుగా 3400 పైగా సేవలను ఆరోగ్యశ్రీ పథ కం కిందకి చేర్చారన్నారు. ముఖ్యంగా ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం చేసే ఖర్చు పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.25 లక్షలకు పెంపు చేయడం చారిత్రాత్మకమన్నారు. ఆరోగ్యశ్రీ పథ కం వర్తించని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పేదప్రజలకు ఆర్థిక సహాయం అందించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కడప నగరంలో ఈ నాలుగేళ్ల లో రూ. 8 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పేదలకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నయ్య, కె. బాబు, షఫీ, నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు బంగారు నాగయ్య, ఎస్. సుబ్బారెడ్డి, కె. రాజశేఖర్‌రెడ్డి, రామక్రిష్టారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జఫ్రుల్లా పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



కడప ఎడ్యుకేషన్: విద్యార్థుల ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న స్టెప్ సీఈఓ సాయి గ్రేస్, సిబ్బంది



కడప కల్చరల్ : విజ్ఞాన శాస్త్ర ప్రయోగం చూపుతున్న జేవీవీ ప్రతినిధి



వైవీయూ: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులతో అధ్యాపకులు

వైవీయూ : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడంతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషా తెలిపారు. బుధవారం కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. గౌరవ అతిథిగా స్విస్ట్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వీర సుధాకర్‌రెడ్డి విచ్చేసి విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ కోఆర్డినేటర్ సహదేవరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో..

కడప నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ప్రదర్శనను కళాశాల డైరెక్టర్ శివ విష్ణుమోహన్‌రెడ్డి, ఆర్ట్స్ కళాశాల విశ్రాంత జువాలజీ ఉపన్యాసకుడు డా. ఎం. వెంకటసుబ్బయ్య విచ్చేసి ప్రదర్శనను ప్రారంభించారు.

సీవీ రామన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్: సర్ సీవీ రామన్‌ను ప్రతి ఒక్క విద్యార్థి స్ఫూర్తిగా తీసుకుని పరిశోధన ప్రతిభను చాటాలని స్టెప్ సీఈఓ సాయిగ్రేస్ పేర్కొన్నారు. బుధవారం కడప నగరం చెమ్మియాపేట బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్సు ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల సైన్సు ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించి తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్టెప్ సీఈఓ సాయి గ్రేస్ విద్యార్థులు ప్రదర్శించిన పలు ఎగ్జిబిట్స్‌ను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సివి రామన్ ఆసియా ఖండంలో విజ్ఞానశాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి వారిగా చరిత్రలో నిలిచారన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న ఆవిష్కరణలకు బహుమతులను అందచేశారు.

– కడప నగరంలోని గురుకుల్ విద్యాపీఠ్‌లో బుధవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 1 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పలు రకాల సైన్సు ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. ఇందులో భాగంగా 9వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన చంద్రయాన్–3 నమూనా ఆకట్టుకుంది. పాఠశాల చైర్మన్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ వీరకుమారి, సీఈఓ వివేకానంద పాల్గొన్నారు.

దిన్నెపాటి వికాస్‌లో...

కడప నగరం భగత్‌సింగ్‌నగర్‌లోని దిన్నెపాటి వికాస్ స్కూల్లో జాతీయ సైన్సు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దిన్నెపాటి వికాస్ స్కూల్ అధినేత బసిరెడ్డి మాట్లాడుతూ సైన్సు వల్ల విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందన్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు మెడల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

కడప ఎడ్యుకేషన్: కడప నగరంలోని మను పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నేషనల్ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. కడప నగరంలోని వివిధ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్ ప్రెజెంటేషన్ , మోడల్ ప్రెజెంటేషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ ముఖ్సిత్‌ఖాన్ సైన్సుడేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్‌తోపాటు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షైక్ మస్తాన్‌వల్లి, షరీఫ్, డాక్టర్ ముకీముద్దీన్, నసార్ ఆయూబ్, ఓమర్ ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ ఆలోచన అలవాటు కావాలి

కడప కల్చరల్ : ప్రస్తుతం విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ పరమైన ఆలోచనలు అలవాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జేవీవీ సీనియర్ నాయకులు ఎస్ సునీత అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక నిర్మల పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శాస్త్రీయ దృక్పథ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాల బయన్న మాట్లాడుతూ సమాజంలో నెలకొని ఉన్న అనేక మూఢనమ్మకాలు వాటి ప్రభావాలు, వాటి లాజిక్‌లను మ్యాజిక్ ద్వారా విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమత విభాగం జిల్లా నాయకులు పి. కామేశ్వరమ్మ. రాయల్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

జాబ్ ఫెస్ట్ - 24కు స్పందన

వైవీయూ : కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ ఫెస్ట్–24కు విద్యార్థుల నుంచి స్పందన లభించింది. ఏపీ కళాశాల విద్య కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఫెస్ట్‌కు 25 కంపెనీల ప్రతినిధులు విచ్చేసి ప్రతిభ కలిగిన అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ చదువుతున్న సమయంలోనే విద్యార్థుకు ఇలాంటి జాబ్ ఫెస్ట్‌ల ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందడం సంతోషంగా ఉందన్నారు. కడప, రాజంపేట, కోడూరు, రాయచోటి, జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి 306 మంది విద్యార్థులు జాబ్ ఫెస్ట్‌కు హాజరుకాగా వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 259 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను దక్కించుకున్నారన్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నిర్వాహకులు ఆఫర్ లెటర్లు అందజేశారు. కార్యక్రమంలో జేకేసీ కోఆర్డినేటర్ సీహెచ్ రాము, జేకేసీ మెంటార్లు సారథి, మంజుల , అధ్యాపకులు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

పశువులకు మెరుగైన వైద్య సేవలు

కమలాపురం: పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైఎస్సార్ పశు వైద్యశాల రీజనల్ ప్రోగ్రామ్ మేనేజర్ కలీం అన్నారు. కమలాపురం పట్టణంలోని పశు వైద్య వాహనాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, పశువులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. వాహనంలో ఏర్పాటుచేసిన ల్యాబొరేటరీ, మందులు ఎంత మేరకు అందుబాటులో ఉన్నాయో పరిశీలించారు. ప్రతి రోజు ఎన్ని కాల్స్ వస్తున్నాయని, ఎన్ని పశువులకు సేవలు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఆరోగ్య భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1962 సంచార వాహనాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడ చికిత్స అందించలేని కేసులను మాత్రమే పశువైద్య శాలలకు తరలించేలా వాహనం రూపొందించారన్నారు. 1962 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి పశువైద్య సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి అనిల్ కుమార్, 1962 వాహన సిబ్బంది పాల్గొన్నారు.



1962 వాహనాన్ని పరిశీలిస్తున్న రీజనల్ ప్రోగ్రాం మేనేజర్ కలీం

కేంద్ర సాయుధ బలగాల వసతి ఏర్పాట్ల పరిశీలన

కడప అర్బన్: ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని కడప, కమలాపురం, రాజంపేట నియోజక వర్గాల్లో విధుల్లో పాల్గొనే కేంద్ర సాయుధ బలగాలకు కల్పించాల్సిన వసతి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ బుధవారం రాత్రి పరిశీలించారు. కడప నగరంలోని రిమ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శిల్పారామం, జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డి.టి.సి), చింతకొమ్మదిన్నె పోలీస్‌స్టేషన్ పరిధిలోని జయరాజ్ గార్డెన్స్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్ర బలగాల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కె. అశోక్‌రెడ్డి, రిమ్స్ సీఐ కె. రామచంద్ర, కడప టూటౌన్ సీఐ ఇబ్రహీం, కమలాపురం సీఐ రామకృష్ణారెడ్డి, చింతకొమ్మదిన్నె సీఐ శంకర్‌నాయక్ ఎస్పీ వెంట వున్నారు. అలాగే అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజక వర్గాల్లో కేంద్ర బలగాలకు వసతి ఏర్పాట్లు పరిశీలించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.



కడపలో కేంద్ర బలగాల వసతి ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

శిలాఫలకం ఆవిష్కరణ

పెండ్లిమర్రి: గ్రామాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నాడని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండూరు గ్రామంలో రూ.20 లక్షలతో ముస్లిం మైనార్టీల శ్మశాన వాటిక వద్ద ప్రహరీ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. గ్రామస్తులు తాగు నీటి సమస్య ఉందని చెప్పడంతో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ బాలయ్య, చంద్రారెడ్డి, నాగేంద్రారెడ్డి, ప్రసాద్, శివారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, నాగిరెడ్డి, రాజారెడ్డి, సుబ్బరామిరెడ్డి, షబ్బీర్ పాల్గొన్నారు.



కొండూరులో ప్రహరీ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

www.shriramfinance.in

రూల్–8(3) స్వాధీనతా ప్రకటన

... "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా తేది: 30.11.2022 నుండి మార్చబడినది. ... 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ... 13(12)కు ... రూల్స్ 2002 ... 3 ... డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. ... సెక్షన్ 14లో ... ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, కడప వారి ఆదేశాల మేరకు ది.28.02.2024న ...

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) నాగార్జునరెడ్డి అంకిరెడ్డిపల్లి, తండ్రి ఎ.వి. కొండారెడ్డి, డి.నెం. 20/584, శంకరాపురం, కడప, **కొత్త చిరునామా:** ఫ్లాట్ నెం.401, 5వ అంతస్తు, లక్ష్మీ శ్రీనివాసరెసిడెన్సీ, ... సూపర్ మార్కెట్, కో–ఆపరేటివ్ కాలనీ, కడప

2) అంకిరెడ్డిపల్లి హారిత, భర్త ఎ.నాగార్జునరెడ్డి, డి.నెం.20/584, శంకరాపురం, కడప **కొత్త చిరునామా:** ఫ్లాట్ నెం.401, 5వ అంతస్తు, లక్ష్మీ శ్రీనివాసరెసిడెన్సీ, ... సూపర్ మార్కెట్, కో–ఆపరేటివ్ కాలనీ, కడప

3) **పఠాన్ నూర్ ఖాన్,** తండ్రి పఠాన్ మహమ్మద్ ఖాన్ లేట్, డి.నెం. 16/510-2-1 , ... నగర్, కడప.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము రూ.86,79,765/- ... మరియు తదుపరి వడ్డీ, ... ఛార్జీలు, పెనాల్టీలు, ఇతో సహా.

ఋణ ఖాతా నంబరు : CUDP4TF1807160001

డిమాండ్ నోటీసు తేది: 04.10.2022

స్థిరాస్తుల వివరములు:-

బిటంనెం.1:– వై.యస్.ఆర్ కడప జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప అర్బన్ సబ్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్, కడప సిటీ, ... వార్డునెం.6, కార్పొరేషన్ వార్డునెం.41, ... డి.నెం.42/5లో ఎ.1.94 సెంట్లు మరియు ఇందున ఎ.0.97 సెంట్లు మరియు ఇందున ఎ.0.48 1/2 సెంట్లు మరియు ఇందున ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్ల స్థలం ... 99 ... లేదా 19.92 మీ. ... 95 ... లేదా 19.11 మీ. ... 104 ... లేదా 20.92మీ.. ... 102 ... లేదా 20.52 మీ. ... మొత్తం ఎ.0.10 సెంట్లు లేదా 484 చ.గ. ఖాళీ స్థలం

బిటంనెం.2:– వై.యస్.ఆర్ కడప జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప అర్బన్ సబ్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్, కడప సిటీ, ... వార్డునెం.6, కార్పొరేషన్ వార్డునెం.41, ... డి.నెం.42/5లో ఎ.1.94 సెంట్లు మరియు ఇందున ఎ.0.97 సెంట్లు మరియు ఇందున ఎ.0.48 1/2 సెంట్లు మరియు ... 95 ... లేదా 19.11 మీ. ... 88 ... లేదా 17.70మీ. ... 109 ... లేదా 21.93 మీ.,.. ... మొత్తం ఎ.0.10 సెంట్లు లేదా 484 చ.గ. ఖాళీ స్థలం

... డి.నెం.41/193-10-3 గల బిల్డింగ్ ... స్థలంతో సహా.

... (SFL) ...

ప్రదేశం: కడప | సం/- అధీకృత అధికారి,
తేది: 28.02.2024 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్